# అసత్య ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా

**- వడ్డెర సంఘం నాయకులు - నిజాలు తెలుసుకొని మాట్లాడాలి**

పెనుకొండ డిసెంబర్ 13 ప్రభాతవార్త



భూములు రిజిస్టర్ చేసుకున్న పత్రాలు చూపిస్తున్న రైతు బ్రహ్మానంద రెడ్డి

అసత్య ఆరోపణలు చేసిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని రొద్దం మండలం ఆర్ లో చర్ల గ్రామానికి చెందిన భూస్వామి బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన పెనుకొండ పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. వడ్డెర సంఘం నాయకులు నిన్నటి రోజున తనపై లేనిపోని ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు .సంఘం నాయకులు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. తాను గ్రామంలో కానీ మరెక్కడైనా కానీ దౌర్జన్యం ఎవరిపైన దౌర్జన్యం చేయలేదని తెలిపారు. పెనుకొండ పద్మనాభరావు కు చెందిన ఆర్ ఎల్ కొత్తూరు గ్రామంలో ఉన్న భూములను వారి వారసులైన కృష్ణారావు బద్రి రావు వసంతరావు సత్యనారాయణ రావుల నుండి 20 22వ సంవత్సరంలో 63 ఎకరాలు భూములను కొనుగోలు చేయడం జరిగింద న్నారు పద్మనాభరావుకు దాదాపుగా 1300 ఎకరాలు భూమి ఉండగా నెల్లూరు సెటిల్మెంట్ కోర్టులో ఆయనకు అప్పట్లో 600 ఎకరాలు భూమి దక్కిందన్నారు అందులో తాను కేవలం 63ఎకరాలు మాత్రమే వారి వారసుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు మిగతా గ్రామస్తులు మిగిలిన భూములను కొనుగోలు చేసి ఉండవచ్చు అన్నారు సదరు భూములకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు గ్రామంలోనికి ఎవరైనా వచ్చి విచారణ జరిపి నిజా నిజాలు మాట్లాడవచ్చని ఆయన తెలిపారు. భూ యజమానులైన వసంతరావు కృష్ణారావు బద్రీనాథ్ సత్యనారాయణ రావులపై గ్రామస్థులు కొంతమంది దౌర్జన్యం చేయడం వల్లే వారు గ్రామం వదిలిపెట్టి వెళ్లారన్నారు.

# ప్రకృతి సిద్ధమైన విద్యుత్తును ఉత్పత్తి చేసుకుందాం

**- బత్తలపల్లిలో పీఎం సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన సదస్సు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ సురేంద్ర

బత్తలపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



అవగాహన సదస్సుకు హాజరైన వినియోగదారులు

ప్రతి ఇంటిపైన ప్రకృతి సిద్ధమైన విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాంలు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో పీఎం సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన సదస్సును బత్తలపల్లి ట్రాన్స్కో ఎఇ శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శివరాం,సురేంద్రలు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగని సౌరశక్తితో ప్రతి ఇంటిపైన ఇంటి అవసరానికి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాయితీపై సూర్యఘర్ యోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు.బొగ్గు,నీటితో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని బొగ్గు నిల్వలు, నీటి వనరులు తరిగిపోయే కొద్ది విద్యుత్ ఉత్పత్తి జరగదని,ప్రకృతి సిద్ధమైన సౌరశక్తితో విద్యుత్తు ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగించుకోవచ్చునన్నారు. ఇళ్ల పైన సోలార్ ప్యానల్ ఏర్పాటుకు దాదాపు 5 ప్రముఖ సోలార్ ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని వారు పేర్కొన్నారు.ఈ పథకం అమలుకు బ్యాంకులు కూడా రుణ సహాయం అందించడానికి ముందుకు వచ్చాయని ఆర్థిక స్తోమత లేని వారు బ్యాంకుల నుండి రుణం పొందవచ్చునన్నారు. జిల్లాలోని ఐదు పంచాయతీలలో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయడానికి మోడల్ పంచాయతీలుగా ఎంపిక చేసామని వీటిలో ఎంపికైన ఉత్తమ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు నగదు బహుమతి ప్రకటించిందన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బత్తలపల్లి బ్రాంచ్ మేనేజర్ సుభాష్, ఫీల్డ్ ఆఫీసర్ జాన్ మోసెస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లింగన్నలు మాట్లాడుతూ సూర్యఘర్ యోజన పథకానికి బ్యాంకుల ఆర్థిక చేయూతపై వివరించారు. ముఖ్యంగా సౌరశక్తితో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోదలచుకున్న ఉన్నవారికి బ్యాంకులలో రుణం పొందాలంటే సిబిల్ స్కోర్ పై ఆధారపడి ఉంటుందని,ఏడు శాతం వడ్డీతో రుణాలు అందిస్తామన్నారు. అనంతరం విద్యుత్ సిబ్బంది,సోలార్ కంపెనీ విక్రేతలు ఏర్పాటు చేసిన సోలార్ ప్లేట్ల ప్రదర్శనను వినియోగదారుల తిలకించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సదస్సులో ధర్మవరం సబ్ డివిజన్ డిఈఈ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్, బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, జనసేన మండల కన్వీనర్ పూల రవి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,విద్యుత్తు వినియోగదారులు,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

బత్తలపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసిల్దార్

రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ స్వర్ణలత అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం ముస్టూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు ఉన్న రైతులతో అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ నాయుడు, సర్పంచ్ ముసలప్ప, మండల సర్వేయర్ జోసెఫ్, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ , దేవాదాయ శాఖ అధికారిణి నాగరత్న, గ్రామ రెవిన్యూ అధికారి ముత్యాలన్న, గ్రామ సర్వేయర్లు విజయ్ కుమార్, ప్రవీన్ కుమార్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులు

అగళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో రెవెన్యూ సదస్సులు రైతుల సమస్యల పరిష్కారానికిచక్కని వేదికలని తహశీల్దారు సుబ్బారావు అన్నారు హుళ్లెకెర పంచాయితీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు 1బి, పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యూటేషన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్పంచు రామకృష్ణప్ప, విఆర్ఓలు పాల్గొన్నారు.



సదస్సుల్లో మాట్లాడుతున్న తహశీల్దారు

# గ్రామ సచివాలయాన్ని రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త



గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మండల పరిధిలోని భక్తరపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం 2 కార్యాలయం ను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిలు . ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామిలు మాట్లాడుతూ:ప్రజలకు పారదర్శకమైన పాలన ప్రజలకు అందించాలని సూచించారు. ఈ సచివాలయాలం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సచివాలయం ద్వారా ప్రజలు అన్నిరకాల సేవలు తక్కువసమయంలో తమఊరిలోనే పొందవచ్చునని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోను భాయి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నర్స గౌడ్ డిటర్ హనుమంత రాయప్ప, వడ్డేరఘురాం, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో కియా అనుబంధ సంస్థ

**- ప్రభుత్వ పాఠశాలకు షెడ్డు,వంట గది వితరణ**
**- మీ బంగారు భవితకు మేం అండ**
**- యస్ ఎల్ ఏపి ఎండి మిన్ షియొ కిమ్**

సోమందేపల్లి డిసెంబరు 13 ప్రభాతవార్త

మీ బంగారు భవితే మాకు ముఖ్యం,మీ భవిష్యత్తే మా లక్ష్యం అన్నారు మిన్ షియొ కిమ్,శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం కియా అనుబంధ సంస్థ యస్ ఎల్ ఏపి అధినేతలు సందర్శించారు.ఈ సందర్భంగ పాఠశాల ఉపాధ్యాయులు నంజుండ,యస్ ఎల్ ఏపి పరిశ్రమ అధినేత మిన్ షియొకిమ్ ను పూల బొకేతో స్వాగతం పలికగ,ఎన్ సిసి విద్యార్థులు కవాతు చేస్తు,విద్యార్థినీలు గౌరవంగ స్వాగతం పలికారు. కియా ప్రతినిధుల రాకతో పాఠశాల ఆవరణలో సందడి వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు మాట్లాడుతు తమ పాఠశాలను మొదటి సారి సందర్శించి విద్యార్థుల సౌలభ్యం కోసం చదువుకోవడానికి,భోజనం తినడానికి అనువుగ ఓ షెడ్డుని నిర్మిస్తామని పేర్కొనడం గర్వకారణం అన్నారు. ఎక్కడో ఇతర దేశాల నుండి వచ్చి మనకు ఇంత సహాయం చేస్తున్న యస్ ఎల్ ఏపి అధినేతలకు సర్వదా రుణపడి ఉంటామన్నారు.అనంతరం యస్ ఎల్ ఏపి పరిశ్రమ ఎండి మిన్ షియొకిమ్ మాట్లాడుతు మీ బంగారు భవిష్యత్తే ముఖ్యమని,సమాజ సేవ,సామాజిక బాధ్యతలో భాగంగ మీ పాఠశాలను మేం ఎంచుకున్నామని,మీరు బాగా చదివి,మీ గురువులు, అమ్మానాన్నలకు,పాఠశాలకు మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.,మీ బంగారు భవితకు మేం అండగ ఉంట మంతు పాఠశాలకు మంచి షెడ్డు,వంట గది నిర్మించి ఇస్తామన్నారు.ఇందులో భాగంగ పాఠశాల పూర్వ విద్యార్థి సత్తి మాట్లాడుతు గ్రామీణ స్థాయిలోని విద్యార్థులకు చేయుతనందించడానికి ముందుకు వచ్చిన కియ అనుబంధ సంస్థ వారికి మనం రుణ పడి ఉండాలని,మీరందరు బాగా చదివి,మంచి స్థాయికి వెళ్ళాళన్నారు.అనంతరం యస్ ఎల్ ఏపి సంస్థ ఎండి,జియం,ప్లాంట్ హెడ్,హెచ్ ఆ హెచ్ ఓడిలు పాఠశాలను,వంట గదిని,వంట చేసే స్థలాన్ని,పాఠశాలల గదులన్ని పరిశీలించారు.అనంతరం యస్ ఎల్ ఏపి అధినేత మిన్ షియొకిమ్ ను ఉపాధ్యాయులు,విద్యార్థులు శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజినేయులు,సుధాకర్,రామారావు,వన్నురప్ప,వెంకటరమన,గిరి,ఉపాధ్యాయునీలు లక్ష్మీ,స్వప్న,భారతి,ఉమాదేవీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పోరుబాటలో పాల్గొన్న మండల వైకాపా నాయకులు

గుడిబండ డిసెంబర్ 13 ప్రభాతవార్త:



రైతు పోరుబాటలో పాల్గొన్న వైకాపా నాయకులు

వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రం లో నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమంలో మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపుమేరకు గుడిబండ మండలానికి చెందిన వైకాపా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, రైతుభరోసా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిబిశివకుమార్, గుడిబండ వైకాపాకన్వీనర్ యంజారేగౌడ్,ఎంపీపీ రాధమ్మ, సర్పంచులు అశ్వత్,లక్ష్మీనారాయణ,గౌరమ్మశివన్న వైకాపానాయకులు తిమ్మేగౌడ్,అనంతరాజు,తదితర వైకాపానాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధ్వజారోహణ అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరాజు రామాంజినప్ప

మడకశిర డిసెంబర్ 13 ప్రభాతవార్త;



ధ్వజారోహణం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరాజు, రామాంజినప్ప

మండల పరిధిలోని భక్తరపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ సన్నిధిలో శుక్రవారం స్వామి వారి ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమంలో సేవాకర్తలు భక్తరపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీమహాలక్ష్మీ దేవాలయ అధ్యక్షులు బెంగళూరు రామాంజినప్ప దంపతులు, రోళ్ల జడ్పిటీసి శ్రీమహాలక్ష్మీ దేవాలయ ఉపాధ్యక్షులు అనంతరాజు దంపతులు పాల్గొన్నారు. వారికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. రామాంజినప్ప దంపతులు, అనంత రాజు దంపతులు భక్తరపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి, జిల్లడగుంట శ్రీఆంజినేయస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలను జరిపించారు. అనంతరం వారికి దేవస్థానం కమిటీ వారు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరియన్న. వైస్ ఎంపిపి మూర్తి,మంజునాథ్, మాలేగౌడులు పాల్గొన్నారు.

# గుత్తి ఆసుపత్రిలో మహిళలకు చీరలు పంపిణీ

గుత్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న గర్భవతులకు భోజనంతో పాటు దాదాపు 100 మందికిపైగా మహిళలకు గుమ్మనూరు నారాయణ చీరలను పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన కేక్ కట్ చేశారు. ప్రజా సంక్షేమం, వారి అభివృద్ధికి తమ గుమ్మనూరు కుటుంబం అన్ని వేళలా అండగా వుంటుందని నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, బద్రివలి, సోమశేఖర్, చికెన్ శీనా, ప్రతాప్, రమేష్, సునీత, రామకృష్ణ, జనసేన కన్వీనర్లు సురేష్, వెంకటేష్‌తో పాటు ఎన్‌డిఎ కూటమి నాయకులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం జిజి పల్లిలో హనుమత్ జయంతి వేడుకలు

అగళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలో హనుమత్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిరన్వహించారు. రామాపురంలో పురాతన ఆంజినేయస్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. ఆంజినేయస్వామికి కేసరి రంగు అంటే ఇష్టం కావున కేసరి రంగును పూశారు. పండితులతో శాస్త్రోక్తంగా ఆంజినేయస్వామికి మంత్రాలను జపించారు. స్వామి మూల విరాట్‌ను అలంకరించిన అనంతరం మహా మంగళహారతితో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. గ్యారగొండనపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఇరిగేపల్లి గ్రామంలో సైతం ఘనంగా వేడుకలను నిర్వహించారు. కోడిపల్లి, రామనపల్లి, రావుడి, బొమ్మనసనపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. అగళి మారుతినగర్‌లో వెలిసిన ఆంజినేయస్వామికి ప్రత్యేకంగా వడల హారాన్ని వేశారు. భక్తులకు పెద్ద ఎత్తున మండలంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# అంగరంగ వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

అమరాపురం డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఆంజనేయ స్వామికి గంగపూజ నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారి సేవలో పాల్గొన్న స్వామీజీ

మండలంలోని పుల్లికుంట, హాలుకూరు, తమ్మడేపల్లి ,అమరాపురం చెరువు ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమజ్జయంతి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. పుల్లికుంట గ్రామంలో గ్రామ సమీపంలోని వంకల్లో ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి విశేష పూజలు నిర్వహించారు.అదేవిధంగా హలుకూరు నందు స్వామివారి మూల విగ్రహానికి రుద్రాభిషేకం ,పంచామృత అభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. తమ్ముడేపల్లి యందు స్వామివారి ఉత్సవాల్లో యలేరాంపురం పీఠాధిపతులు హనుమంతనాథ స్వామీజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆంజనేయ స్వామికి విశేష పూజ నిర్వహించినారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.చెరువు ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఆర్యవైశ్య యువక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ప్రతి దేవాలయాల్లో కూడా మహిళలు ఆంజనేయ స్వామికి హారతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా ప్రతి దేవాలయాల్లో కూడా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# గుణేహళ్లిలో గుర్తు తెలియని వ్యక్తులు 200 వక్కచెట్లు నరికివేత

అమరాపురం డిసెంబర్ 13 ప్రభాతవార్త



వక్క చెట్లునరికి వేసిన దృశ్యం



తహసిల్దార్ కు వినతి చేస్తున్న దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామపంచాయతీకి చెందిన గుణేహళ్లి గ్రామం నందు గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రైతుల పొలాల్లోని దాదాపు 200 వక్కచెట్లను నరికి వేసిన సంఘటన చోటుచేసుకుంది. గుణేహళ్ళి గ్రామంలోని ఈరన్న క్రిష్టప్ప నంజుండప్ప ల పొలంలలో శుక్రవారంతెల్లవారుజామున పొలం వద్ద వెళ్లి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు సంవత్సరాలకు పెంచి పోషించిన వక్కచెట్లను నరికివేసినట్లు బాధిత రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ మారుతి ప్రసాద్ కు వక్క చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేసినట్లు దీనిపై తమకు న్యాయంచేసి ఆదుకోవాలని వినతిఅందజేసినట్లువారు పేర్కొన్నారు. ఇలాంటి విష సంస్కృతి ఈ ప్రాంతంలో ఎప్పుడూ లేదని దీనిపై సమగ్ర విచారణ చేసి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఈ నీళ్లు తాగితే రోగాలు రావా..?!

**- కుళాయిలకు రంగు మారిన దుర్వాసన వచ్చే నీళ్ల సరఫరా**
**- ఇబ్బందులు పడుతున్న వ్యాసాపురం గ్రామ ప్రజలు**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రంగు మారిన నీరు దృశ్యం

రంగు మారిన, దుర్వాసన వచ్చే నీటిని ఎలా తాగాలని మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన ప్రజలు వాపోతున్నారు. కుళాయిలకు తాగునీటి పేరుతో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ సరఫరా చేస్తున్న నీరు తాగడానికి పనికిరావడంలేదని మండిపడుతున్నారు. గ్రామానికి నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుండి నాలుగు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారని అయితే ఆ నీరు ఎంతమాత్రమూ తాగడానికి పనికిరాదన్నారు. ఆర్థికంగా ఉన్నవాళ్లు డబ్బులు పెట్టి ఫిల్టర్ నీటి క్యాన్లు తెచ్చుకొని తాగుతున్నారని అయితే పేద, మధ్య తరగతి ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో రంగు మారిన దుర్వాసన వచ్చే నీటినే తాగుతున్నారని తద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. నెల రోజులకుపైగా గ్రామానికి రంగుమారిన దుర్వాసన వచ్చే నీటినే సరఫరా చేస్తున్నారని రక్షిత మంచినీటికి తాము దూరమవుతున్నామని ప్రజలు మండిపడుతున్నారు. నీటిని ఫిల్టర్, క్లోరినేషన్ చేయకుండా కుళాయిలకు సరఫరా చేస్తుండటం చేత ప్రజలు జలుబు, తలనొప్పి, జ్వరం, కడుపుకొప్పితో బాధపడుతున్నారని ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# సాక్షి జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

**- ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య**

సత్య సాయి జిల్లా వైద్యము డిసెంబర్ 13 ప్రభాతవార్త:



అడిషనల్ ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యలయంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి శ్రీనివాసులు, కెమెరా మెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డిలపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన కొంత మంది గుండాలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని సత్యసాయి జిల్లా ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఖండిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే నాయకత్వం డిమాండ్ చేస్తోందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడం తీవ్రంగా పరిగణించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టుపై దాడులపై నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలన్నారు. రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు పుల్లయ్య, సాక్షి రాజేష్, గంగిరెడ్డి, విజయ్, సతీష్, నూర్, గణేష్, నాగరాజు, ఉద్దండం చంద్రశేఖర్ ,అంజి ప్రసాద్, గోపాల, రవి, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

# తూముచెర్ల తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**- పనులు ప్రారంభించిన టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య**

కనగానపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త



భూమి పూజ చేస్తున్న మండల కన్వీనర్ యాతం పోతులయ్య

మండలంలోని రంగంపేట క్రాస్ నుండి చెన్నమనేని కోట తూముచెర్ల తగర కుంట వరకు తారు రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ యాతం పోతులయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక ఈ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడే వారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో వచ్చే సంక్రాంతి పండుగలోపే పనులు ప్రారంభిస్తామని మండల కన్వీనర్ తెలిపారు. తారు రోడ్డు పనులు ప్రారంభించడంతో ఆ గ్రామాల ప్రజలు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాతం మల్లికార్జున,సర్పంచ్ బంగి మల్లేశ్, మాజీ ఎంపీటీసీ ఆదెప్ప, యాతం శ్రీరాములు, యాతం జయశంకర్, బోర్ల చెన్నప్ప,యాతం రామకృష్ణ, చంద్రాయుడు,నరసప్ప,బాలశివ, సదానంద, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంకు వద్ద సిపిఐ నాయకుల ధర్నా

**- గోల్డ్ లోన్ వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయాలని డిమాండ్**

కనగానపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త





స్టేట్ బ్యాంకు వద్ద ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెల్లం మహదేవ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి బెల్లం మహదేవ్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ లో రైతులు బంగారు నగలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారని బ్యాంక్ అధికారులు వడ్డీ కట్టించుకోకుండా అసలు వడ్డీ కలిపి కట్టించుకోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు దళారులతో లక్ష రూపాయలకు రెండు రోజులకే 2000 రూపాయలు వడ్డీ చెల్లించి బ్యాంకులో రెన్యువల్ చేస్తున్నారని అలా కాకుండా బ్యాంక్ అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేసుకోవాలని అకాల వర్షాలతో రైతులకు పంటలు కూడా దక్కలేదని అన్నారు. బ్యాంకు అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం బాలరాజు, రైతు సంఘం అధ్యక్షుడు పసల నాగరాజు, వడ్ల గోవిందు ,బద్దలాపురం రామాంజనేయులు, మహానంద ,సిపిఎం జిల్లా కార్యదర్శి పెద్దన్న,సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అవినీతి, అక్రమాలు..!

**-ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షల ఫీజు దిగమింగారని ఆరోపణలు**
**-ఈనెల 9న కలెక్టర్‌కు రాతమూలకంగా పిర్యాదు చేసిన మోపిడి నివాసి**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త





మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని మోపిడి గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రం అనంతపురంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు చేశారు. ఆదర్శ పాఠశాలలోని కేజీబీవీ టైప్-4 బాలికల హాస్టల్ ఉంటూ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎస్ఏ ద్వారా 2021 నుంచి 2024 వరకు వచ్చిన నాలుగు సంవత్సరాల పరీక్షల ఫీజును విద్యార్థులకు చెల్లించకుండా దాదాపు 1,20,000 రూపాయలను ప్రిన్సిపాల్ స్వాహా చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. బాలికల హాస్టల్ నిర్వహణ కోసం విద్యార్థుల నుండి డబ్బులు వసూళు చేస్తున్నారని నిర్వహణ కోసం రెండు విడతల్లో వచ్చిన 50,000 రూపాయల్లో కొంత మాత్రమే ఖర్చుచేసి మిగిలిన మొత్తాన్ని స్వాహా చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. బాలికల హాస్టల్‌కు మినరల్ వాటర్ తెప్పించకనే తెప్పిస్తున్నట్లు నెలకు3,000రూపాయలు బిల్లు పెట్టుకొంటున్నారని, హాస్టల్ నిర్వహణ,పాఠశాలనిర్వహణ ఖర్చులోనూ రెండుచోట్లా ఒకేబిల్లులు చూపిస్తూ నిధులను దుర్వినియోగం చేశారని పిర్యాదులో ఆరోపించారు. 2020నుంచి 2024 వరకు ఆదర్శ పాఠశాలకు, హాస్టల్ నిర్వహణకు వచ్చిన నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరుపాలని పిర్యాదులో పేర్కొనడం విశేషం.

**ప్రిన్సిపాల్ వివరణ :** ఈ విషయమై ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారిను 'ప్రభాతవార్త' వివరణ కోరింది. దీంతో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోపణల్లో వాస్తవం లేదని అధికారులు ఎప్పుడైనా విచారణ జరుపవచ్చన్నారు. ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఫీజు గత ఏడాది నవంబర్ 29న 32,750 రూపాయలురాగా విద్యార్థులకు నగదు రూపంలోనూ, ఈ ఏడాది నవంబర్ 11న వచ్చిన 42,950 రూపాయలను ఫోన్ పే ద్వారా విద్యార్థులకు చెల్లించామన్నారు. ప్రస్తుతం హాస్టల్‌లో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 51 మంది ఉన్నారన్నారు. హాస్టల్ నిర్వహణ బిల్లులపై మే నెలలోనే ఆడిట్ కూడా పూర్తి అయిందని చెప్పారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

అగళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న కమిటీ అధ్యక్షులు

అగళి మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగత కెజిఎ గుప్తా తనయుడు వెంకటేష్‌బాబు, మారుతినగర్‌లో వెలిసిన ఆంజినేయస్వామికి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను తెల్లవారు జామునుంచే అభిషేకాలు నిర్వహించారు. పాలు, నెయ్యి, పెరుగు, చెక్కెర, ద్రాక్ష తదితర వాటితో అభిషేకాలు నిర్వహించారు. ఆంజినేయస్వామితోపాటు శనిమహాత్ముని మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. సీతారామాంజినేయస్వామి విగ్రహాలకు అభిషేకాలు చేయడంతోపాటు విఘ్నేశ్వరస్వామి, అయ్యప్ప, సుబ్రహ్మణ్ణేశ్వర స్వామితోపాటు తోటద అప్ప నవగ్రహాలు తదితర దేవుళ్లకు అభిషేకాలు నిర్వహించారు. సీతారామాంజినేయస్వామి, ఆంజినేయ స్వామి మూల విరాట్‌లను అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, అర్చనల అంతరం మహా మ ంగళహారతి తీర్థ ప్రసాదాలను ఇచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెజిగె గుప్తా కళాశాల అధ్యక్షులు గోవిందప్ప, దివంగత ఫౌండర్ కెజిఎ గుప్తా తనయుడు వెంకటేష్‌బాబు, రవికుమార్, కార్యదర్శి శ్రీనివాస్, కోఆర్డినేటర్ శివప్ప, ఉపాధ్యక్షులు కృష్ణప్ప, మెంబర్లురంగనాథప్ప, అక్బర్ అలీఖాన్, సత్యప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గోనబావి వాసికి గౌరవ డాక్టరేట్

గుమ్మఘట్ట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



డాక్టరేట్ అందుకుంటున్న రంగస్వామి

అనంతపురం జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గుమ్మఘట్ట మండలంలోని గోనబావిలో నివసిస్తున్న పోగునూలు రంగస్వామి కనుమరుగు అవుతున్న నాటక రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి హైదారాబాద్‌లోని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ గౌరవ డాక్టరేట్‌ను శుక్రవారం అందజేసింది. ఇతను గతంలో కూడా విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయ సంస్థ చే ప్రతిభ పురస్కారం కూడా పొందిన విషయం విధితమే. పౌరాణిక పద్య నాటకాల్లో బాలనాగంలో కార్యవర్థి పులిరాజు హరిచంద్రలో కాల కౌశికుడు సత్య కీర్తి ఎన్నో పాత్రలు పోషించాడు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ నాటక రంగంలో మరింత కృషి చేస్తూ భావి తరాల వారికి నాటక రంగంలో ఆసక్తి కలిగేలా కృషి చేస్తానని తెలియజేశాడు. తన కుమారులను కూడా నాటకరంగంలో రాణించేలా ఇప్పటి నుంచే తర్ఫీదు ఇస్తూ పలు నాటకాల్లోన్ల నటింప చేశాడు. ఈ సందర్భంలో అనంతపురం జిల్లా నాటక ప్రియులు, గుమ్మఘట్ట మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ రంగస్వామి మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులకు మెటీరియల్ పంపిణీ



ఎన్నికల అధికారులకు సూచనలు ఇస్తున్న అర్ డి ఓ వసంత బాబు.


బ్రహ్మ సముద్ర డిసెంబర్ 13. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందుకళ్యాణ దుర్గం దివిజల్ అధికారీ వసంత బాబు సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులకు రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల యందు 14 తేదిన(నేడు) జరు గుబోవు సాగునీటి సంఘాల ఎన్నికలపై రివ్యూ మీటింగ్ నిర్వహిస్తు సాగునీటి సంఘాల ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలనుఅదేశిస్తు ఈఎన్నికల అధికారులకు ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ అందచేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో.అర్ డి ఓ.వసంత బాబు.తహసీల్దార్ అర్ సుమతి. ఎంపి డి ఓ. నంద కిషోర్.డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ రెడ్డి.అర్ ఐ నాగిరెడ్డి మరియు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# సెక్టోరియల్ పోస్టుల భర్తీలో న్యాయం చేయని అధికారులపై చర్యలు తీసుకోండి.

**తాజా నోటిఫికేషన్‌తో పోస్టులు భర్తీ చేయాలి.**

**జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఆర్ఐఎఫ్ నాయకులు**



జాయంట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆర్ఐఎఫ్ నాయకులు.

గుమ్మఘట్ట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులు భర్తీలో సామాజిక న్యాయం చేయని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మఘట్ట మండల ఎంఈఓ 2 డాక్టర్ హెచ్.రామచంద్ర జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులు భర్తీ విషయంపై గడిచిన నాలుగు నెలలుగా జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సెక్టోరియల్ ఆఫీసర్ల భర్తీ ప్రహసనంగా మారిందన్నారు. ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు అనేకసార్లు సామాజిక న్యాయం పాటించమని నెత్తినోరు మొత్తుకున్నప్పటికి అధికారులు తమ అనుకున్నది చేసి ఎస్సీ, ఎస్టీలకు ఇతర బలహీన వర్గాలకు ఎలాంటి న్యాయం చేయకుండా వారిని అనర్హులుగా ప్రకటించి, అస్మదీయులకు పెద్దపీట వేసి, జాబితా తయారు చేసి ఎంపిక జాబితాను విద్యాశాఖ కమిషనర్ ఎస్పీడి ఆమోదం కొరకు పంపినట్లు తెలిసిందన్నారు. ఈ జాబితాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించకూడదని, గతంలో పనిచేసి అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఎంపిక చేసినట్లు తెలిసిందని, గతంలో ఇక్కడ పనిచేసిన డిఈఓ వలక్ష్మి అవినీతి కార్యక్రమాలకు పరాకాష్ట అని, ఆ ఎంపిక జాబితా వాస్తవానికి ఆమెపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కానీ అలా కాకుండా నెలలు సాగదీసి పాత జాబితానే ఆమోదించే ప్రయత్నం చేయడం గర్హనీయమన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా అత్యున్నత అధికారి, జిల్లా మెజిస్ట్రేట్ ఆ గౌరవం అందరికి ఉందని, కానీ ఈ ఎంపిక జాబితా విషయంలో కలెక్టర్ దృష్టి సారించకపోవడం, అవినీతి అధికారుల ప్రతిపాదనలకే సయ్యనడం సబబుగా లేదన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు, ఎంపి, శాసనసభ్యులదరూ ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అక్రమాలతో అధికారుల రూపొందించిన అస్మదీయుల జాబితాను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముత్యాలరాజు, రాష్ట్ర స్టీరింగ్ కమిటి రామకృష్ణ, జిల్లా గౌరవ అధ్యక్షులు కోటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎల్‌సి ఆధునికీకరణకు తక్షణం నిధులు మంజూరు చేయాలి. సిపిఐ జగదీష్

డి.హీరేహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్.

తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికీకరణ పనులకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తక్షణం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో మైనార్టీ నాయకుడు మైనుద్దీన్‌తో కలిసి ప్రభాతవార్తతో మాట్లాడుతూ హంద్రీనివా కాలువ వెడెల్పుకు చర్యలు తీసుకున్నట్టే హెచ్ఎల్‌సికి ఆధునికీకరణ పనులతో వెడెల్పు చేసినట్లయితే 32.5టిఎంసీల నీటిని తీసుకోవడానికి వీలవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఆధునికీకరణ పనులు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500ల కోట్ల నిధులు కేటాయించి నాలుగు వేల క్యూసెక్కుల నీరు ప్రవహించేలా యుద్దప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పనులకు శ్రీకారం చుట్టినప్పుడే హెచ్ఎల్‌సికి కేటాయించిన 32.5టిఎంసీల పూర్తిస్థాయి నీటిని తీసుకొని వాడుకోవడానికి సులువు అవుతుందని ఆయన తెలిపారు. హెచ్ఎల్‌సి ఆధునికీకరణ పనులకు నిధుల విడుదలకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పూర్తి బాధ్యత వహించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

**అక్రమాల నియంత్రణకు అభినందనీయం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మద్యం బెల్టు షాపుల కట్టడి చేస్తూ చర్యలు చేపట్టినందుకు అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని ఆయన చెప్పారు. ల్యాండ్, సాండ్ మాపియాను అరికట్టడం సంతోషించదగ్గ విషయమైనప్పటికి ప్రజలకు సులువుగా ఇసుక, ఎర్రమట్టి లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

డి.హీరేహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



ప్రమాదంలో దెబ్బతిన్న కారు.

డి.హీరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం క్రాస్ వద్ద నేషన్ హైవే పై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కర్ణాటకలోని దావనగేర నుండి ఆదోనికి వెళుతున్న ఇన్నోవా వాహనాన్ని వెనుక నుండి వచ్చిన మోటీర్ సైకిల్ గుద్దడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇరువురు కిందపడి రక్తగాయాలు అయ్యాయన్నారు. వెంటనే వారిని బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఫ్రైడే ను డ్రైడే గా పాటించాలి

**- డాక్టర్ శ్రావణ్‌కుమార్**

డి.హీరేహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



పరిశుభ్రతపై అవగాహన పరుస్తున్న వైద్య అధికారి, సిబ్బంది

ప్రతి ఒక్కరూ విధిగా ఫ్రైడే ను డ్రైడే కార్యక్రమంను విధిగా పాటించాలని, అప్పుడే దోమ కాటు వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ పొందచ్చునని డి.హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మదనపల్లి, లక్ష్మీపురం గ్రామాలల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని వారు పర్యవేక్షణ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో లార్వా ఉన్న నీటి నిల్వలను గుర్తించి వాటిని పారబోయడం జరిగిందన్నారు. దోమల నివారణకై ఇంటింటికి దోమల మందు పైరిత్రమును పిచికారి చేయించారు. నీటి గుంటలలో వేస్ట్ అయిల్ బాల్స్‌ను వేయించారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ దోమ మంచి నీటిలో మాత్రమే పడుతుందని, పగటిపుటే కుడుతుందని తెలియజేశారు. కావున వారానికి ఒకసారి నీటి నిల్వలను పారబోసి పొడిబట్టతో తుడిచి ఆరబెట్టుకోవాలని సూచించారు. నీటి తొట్టెల మీద మూతలను పూర్తిగా బిగించుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాలలో వాడి పడేసిన కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు, టైరున్ల లేకుండా చూసుకోవాలని, దోమ కుట్టకుండా దోమతెరలు వాడాలని, సాయంత్రం పూటలా వేపాకు పొగ వేసుకోవాలని, కిటికిలకు బిగించుకోవాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంకు వెళ్లి చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ రాజశేఖర్, ఎఎన్ఎం పార్వతి, ఎంఎల్‌హెచ్‌పి భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ శివ, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగు ల్లో ఆత్మ స్థైర్యం నింపాలి

**- అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు**

**- రెండు రోజులు పాటు స్వశక్తి కరణ ప్రక్రియ శిక్షణ కార్యక్రమం**

కొత్తచెరువు డిసెంబర్ 13 ప్రభాతవార్త



దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు



శిక్షణ కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులు

దివ్యాంగులకు తగిన ప్రోత్సాహం అందించి వారిలో ఆత్మస్థైర్యం నింపితే వారు ప్రతి రంగాల్లో రాణిస్తారని అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలోని ఎస్ ఎల్ వి ఫంక్షన్ నందు దివ్యాంగులకు స్వశక్తి కరణ ప్రక్రియ శిక్షణ కార్యక్రమంను ఆర్డిటి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్నారు వాటిలో భాగంగా మొదటిరోజు శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని కదిరి, బత్తలపల్లి మడకశిర ప్రాంతాల నుంచి 150 మంది దివ్యాంగుల నాయకులకు హాజరయ్యారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఉమ్మడి జిల్లా న్యాయ సేవా సదస్సు లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్ పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ ,నైపుణ్య అభివృద్ధి అధికారి చైతన్య కుమార్ తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా దివ్యాంగుల ను ఉద్దేశించి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం అందులో వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం గురించి వివరించారు అలాగే హక్కులు, చట్టాలు గురించి నాయకులకు ప్రభుత్వ ఉద్యోగులు మధ్య సత్సంబంధాలు, పైఅవగాహన కల్పించారు సమాజంలో వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను క్షుణ్ణంగా వివరించారు దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి , ఎసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఎంఈఓ గోపాల్ నాయక్, ఏవో నటరాజ్, శోభారాణి ఆర్టీసీ సూపర్వైజర్, డిపిఎం రామిరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బూదగవి గ్రామంలో సాగునీటి సంఘం ఎన్నిక

**-ఎంఐ ట్యాంకు పరిధిలో 59 మంది ఓటర్లు**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో శనివారం సాగు నీటి సంఘం ఎన్నిక జరుగనుంది. ఇందుకోసం రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని చెరువు (ఎంఐ ట్యాంకు) పరిధిలో మొత్తం 59 మంది ఓటర్లు ఉండగా పురుషులు 35 మంది, మహిళలు 22 మంది ఉన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి సంఘం ఎన్నిక నిర్వహణకుగాను ఈనెల 11వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. శనివారం ఎంఐ ట్యాంకు పరిధిలోని 6 ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నిక నిర్వహిస్తామని మధ్యాన్నం అందులోంచి అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక జరుగుతుందన్నారు. ఏకాభిప్రాయంతో ఎన్నిక జరుగని పక్షంలో చీటీల రూపంలో ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కాగా మండల పరిధిలోని నెరమెట్ల హెచ్ఎల్‌సీ కాలువ పరిధిలో 511 మంది ఓటర్లు, రాయంపల్లి జీబీసీ కాలువ పరిధిలో 89 మంది ఓటర్లు ఉన్నారన్నారు. నెరమెట్ల రైతులు బొమ్మనహాల్ మండలం కల్లుదేవనహల్లిలో, రాయంపల్లి రైతులు విడపనకల్లు మండలం పాల్తూరులో జరిగే సాగునీటి సంఘం ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని వివరించారు.

# హిందూ దేవాలయాల్లో ప్రభుత్వం, రాజకీయ జోక్యం తగదు

**- మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా**

గుత్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

హిందువుల మనోభావాలు దెబ్బతీసే రీతిన దేవాలయాల్లో రాజకీయంతో పాటు ప్రభుత్వ జోక్యం తగదని మాజీ ఎమ్మెల్యే కొ్ట్రికె మధుసూదన్‌గుప్తా డిమాండ్ చేశారు. మితిమీరిన జోక్యం కారణంగా సనాతన ధర్మాలు పాటించే హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. అన్యమతస్తుల వల్ల హిందువుల దేవాలయాల్లో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా వుండేందుకు జనవరి 5న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావంకు పెద్దఎత్తున హిందువులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపండు వెంకటరమణ, మురళి, పాల్గొన్నారు.

# పార్కు ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- స్వామి వారికి పంచామృతాభిషేకం, ఆకుపూజలు**

ఉరవకొండ, డిసెంబర్ 12 ప్రభాతవార్త



పట్టణంలోని 11వ వార్డు పార్కు అభయాంజినేయ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర త్రయోదశి శనివారం హనుమద్ వ్రతాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, ఆకు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి పూజలు, అర్చనలు నిర్వహించగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందించింది.

# ఈనెల 15లోపు బీమా ప్రీమియం చెల్లించండి

**-మండల వ్యవసాయాధికారి జి.శుభకర్**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఆమిద్యాల రైతు సేవా కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ఏవో జి.శుభకర్

రైతులు ఈనెల 15వ తేదీలోగా రబీ పంట కాలంలో సాగు చేసిన పప్పుశెనగ తదితర పంటలకు ప్రీమియం చెల్లించి బీమా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి రబీ పంటల ఈ-క్రాప్ బుకింగ్, పంట బీమా ప్రీమియం చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులకు పంటలకు బీమా చేసుకోవడంవల్ల చేకూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ కేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీఓ

**-బాల్య వివాహాలవల్ల జరిగే అనర్థాలపై అవగాహన**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పట్టణంలోని పాతపేట ప్రాంతంలోగల 13, 22 అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఐసీడీఎస్ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తల్లులు, కిశోర బాలికలకు బాల్య వివాహాలు, రక్తహీనత, హెల్ప్‌లైన్, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడంవల్ల బిడ్డ బరువు తక్కువగా జన్మించడం, అనారోగ్యానికి గురికావడం, తల్లి, బిడ్డ రక్తహీనతకు గురికావడం అనారోగ్యం క్షీణించడం జరుగుతుందన్నారు. ఎవరైనా మహిళలు సమాజంలో ఇబ్బందులు పడుతుంటే 1098, 181, 100 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతోపాటు ఇంట్లో చేసుకొనే ఆహారంలో అన్నిరకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మునగాకు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఎన్.విజయకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్వేతనాగు, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం విజన్-2047

తాడిమర్రి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పేదరికం లేని సమాజం విజన్-2047 లక్ష్యాన్ని తెలియజేస్తుందని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని 2047 విజన్‌ను తయారు చేశారని, ముందు చూపుతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి న్యాయం చేయడమే ఈ విజన్ లక్ష్యమన్నారు. పారిశ్రామికంగా వ్యవసాయం పరంగా నిరుద్యోగులు లేని ఆంధ్ర ప్రదేశ్‌ని అగ్రగామిగా చూడటమే విజన్ లక్ష్యమన్నారు. ఇటువంటి సమయంలో ప్రతిపక్ష హోదా కూడా లేని వైఎస్ఆర్‌సిపి సిగ్గు ఎగ్గు లేకుండా వైసీపీ నేతలు కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేయడం అంటే దగాకోరుల దండ యాత్రలా ఉందన్నారు. ఇప్పటికైనా మంచి చెడును గుర్తిస్తేనే వైసీపీకి చరిత్ర ఉంటుందన్నారు.

# ఆ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శుల కుర్చీలు ఖాళీ

కంబదూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త




కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో సిబబ ంది కొరత కారణంగా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రెగ్యులర్ ఎంపిడిఓ ఎంపిడిఓ లేక పోవడంతో కళ్యాణ దుర్గం ఎంపిడిఓ ఇన్‌చార్జ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఇక అడ్మినిస్ట్రేషన్ అధికారి, ఈఓఆర్డి మాత్రమే కార్యాల సిబ్బందిగా విధులను నిర్వర్తిస్తున్నారు. మండలంలోఓ 12 గ్రామ పంచాయితీ లుండగా కేవలం ముగ్గురు పంచాయితీ కార్యదర్శిలున్నారు. ఆ ముగ్గురిలో ఒకరికి కంబదూరు పంచాయితీ కార్యదర్శిగా ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించగా, ఇటీవల జరిగిన రాఘవేంద్ర బాబు ఆత్మహత్య ఘటన కారణంగా సెలవులో వెళ్లిపోయారు. ఇక మిగిలిన 12 గ్రామ పంచాయితీలకు గాను ఇద్దరు కార్యదర్శిలు మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉంది. ఇలా ఇన్‌చార్జ్‌లను నియమించడంతో ప్రజా సమస్యలను గుర్తించడంలో అధికారులకు కష్టతరమవుతుందని పలువురు భావిస్తున్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణలలో భాగంగా ఆపార్ కోసం విద్యార్థులు జనన ధృవీకరణ పత్రం కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సిబ్బంది కొరత కారణంగా ఎవరు ఎక్కడున్నారో, ఎవరిని అడిగి సమస్యను పరిష్కరించుకోవాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఈ విషయమై ఉన్నతాధికారులు చొరవ చూపి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

# బాల్య వివాహాలు, పీసీ పీఎన్‌టీడీ చట్టంపై అవగాహన

**-వివిధ అంశాలను తెలియజేసిన డాక్టర్ పావని**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త




పెద్దముష్టూరు గ్రామంలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిని డాక్టర్ పావని సిబ్బంది

బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని తద్వారా ఎన్నో అనారోగ్య, కుటుంబపర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యాధికారిణి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని పెద్ద ముష్టూరు గ్రామంలో శుక్రవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు బాల్య వివాహాలు, పీసీ పీఎన్‌టీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ డాక్టర్ పావని, హెల్త్ ఎడు ్యకేటర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ లింగ వివక్షత సరికాదని ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలని సూచించారు. కొందరు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువని నిర్ధారించుకొని భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని వారు పీసీ పీఎన్‌డీటీ చట్టం కింద శిక్షార్హులన్నారు. ఆడ పిల్లలకు సరైన వివాహ వయసు రాకనే బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని ఆడపిల్లల చదువు, భవిష్యత్తు పాడవుతుందన్నారు. చిన్న వయసులో గర్భాదారణతో పుట్టబోయే పిల్లలో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమై మృత శిశువులు జన్మించడం, పుట్టిన బిడ్డలో ఎదుగుదల లేకుండా పోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ హిమబిందు, ఏఎన్ఎం హేమలత, హెల్త్ అసిస్టెంట్ రఘునాథ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాంగ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించరాదని కోర్టు ఆదేశం

**-సంక్షేమ సంఘం అధ్యక్షులు మిడతల విశ్వనాథ్**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఉరవకొండ దేవాంగ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించరాదని జిల్లా కోర్టు ఆదేశించిందని సంక్షేమసంఘం అధ్యక్షులు మిడతలవిశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ దేవాంగ కుల పెద్దల కమిటీ అధ్యక్షులు కొమ్మసాని బాలచంద్ర గురువారం రోజున దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నికల నియమావళిని ప్రకటించారని దానిపై తాను జిల్లా కోర్టును ఆశ్రయించానన్నారు. దీంతో కేసు నంబర్ ఎస్ఓపి 42/2024 అండ్ పిటీషన్ ఐఎ 1152/2024గా నమోదు చేయబడిందన్నారు. శనివారం కోర్టు ఈవిషయమై విచారించి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించిందని మిడతల విశ్వనాథ్ ఆ ప్రకటనలో వివరించారు.

# నేడు ఉరవకొండలో మెగా జాబ్ మేళా

**- విస్తృతంగా ఏర్పాట్లు చేసిన అధికార పార్టీ నాయకులు**

**- హాజరు కానున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా జాబ్ మేళా కోసం ఏర్పాటు చేసిన శిబిరాలు

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో నేడు (శనివారం) ఉరవకొండ పట్టణంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరుగనుంది. ఇందుకోసం స్థానిక ఎస్.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అధికార పార్టీ నాయకులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. ఉరవకొండ నియోజకవర్గంలోని 5,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పేరు మోసిన 60కుపైగా కంపెనీలు పాల్గొంటున్నాయని సమాచారం. 10వ తరగతి, ఇంటర్, డిప్లొమో, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పీజీ (ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ తదితర చదువులు చదివినవారు) ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలుస్తోంది. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నెల జీతం 12,000 రూపాయల నుండి 50,000 రూపాయల వరకు ఉంటుందని నిర్వాహకుల ద్వారా తెలుస్తోంది. ఇదివరకే పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగులు ఉదయాన్నే ఉరవకొండకు చేరుకోవాలని సూచిస్తున్నారు.

# డిఎస్సి అభ్యర్థులుకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

కళ్యాణదుర్గం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పట్టణంలో డిఎస్సి కోచింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్ సద్వినియోగం చేసుకుని ఉపాధ్యాయులుగా పదవులు అందుకుని బావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతలను చేపట్టాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం నానా భారతి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన ఉద్యోగమేళా కార్యక్రమంలో డీఎస్సీ పూర్తి చేసుకున్న సుమారు వెయ్యి మంది అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవంలో తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి అంశంపైనే తొలి సంతకం చేశారని గుర్తించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. వారి ఆశయంలో భాగంగానే రాష్ట్రంలోనే ప్రప్రథమంగా కళ్యాణదుర్గం పట్టణంలో రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన ఉపన్యాసకులను రప్పించి డీఎస్సీ కోచింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కోచింగ్ తీసుకున్న వారందరూ స్టడీ మెటీరియల్సు సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో ఉత్తమంగా ఉత్తీర్ణులై ఉపాధ్యాయులు కావాలని ఆకాంక్షించారు.

